22.9.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:36 విడిప్రతి రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్ రైతు




స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

### ఆనం వివేకానందరెడ్డి ఆతిథ్య సేవలు, అలంకారాడంబరాలకు డంగై పోయారు!

## చరిత్ర సృష్టించిన ఛైర్మన్ల సదస్సు

మునిసిపల్ ఛైర్మన్ల రాష్ట్రస్థాయి సమావేశం 20, 21 తేదులలో నెల్లూరులో "వైభవంగా" జరిగింది. వైభవం అని ఎందు కంటున్నా మంటె నెల్లూరు ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి దాన్ని ఒక పెలి కాక, ఒక జాతర మాదిరి జరిపించారు కాబట్టి! రెండు రోజుల పాటు వివేకా నందరెడ్డి చేసిన ఆతిథ్యపు అతిశయానికి ఛైర్మన్లు మేయర్లు మహదానంద పరవశులై పోయారు. మునిసిపల్ కమీషనర్లు తమ మాట విననందుకు, చీపుర కట్ట సైతం స్వతంత్రించి కొనే అధికారం తమకు లేనందుకు, పాకీ పనివాడ్ని కూడా తమంతట తాము చెప్పి, పని చేయించే స్వేచ్ఛ తమ కివ్వనందుకు నిరసనగా, కేకలు పెట్టి, ఆగ్రహం వ్యక్తం చేసి, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలనే తలంపుతో వచ్చిన ఛైర్మన్లు, మేయర్లు ఆ సంగతి మర్చిపోయి సభా వేదిక అలంకరణల గురించి, బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ల రుచుల గురించి, పూల బొకేల సౌరభాల గురించి, మెమొంటోల అందం గురించి, గుడిలో పూజలు, శేష వస్త్రాల ఆదరణ గురించి, తమకు జరిగిన రాచ మర్యాదల గురించి తలపో కోవడంతోనే ...పెట్టుకొనే విధంగా వారిని హావ్పైజ్ ...సి పారేశారు వివేకానంద రె.. ఛైర్మన్లు రైల్లు దిగిన దగ్గ...ంచి తి..గి ఎక్కే ...రకు పండగ కొచ్చిన కొత్త అల్లుడికి అత్తింట్లో చేసే సపర్యలన్నీ చేశారు.

సమావేశ మందిరమైతే శోభనం గ...ని తలపింప చేసింది. విఆర్ హైస్కూల్ గ్రౌండ్స్ మధ్యలో మయసభ కట్టినట్లు కట్టారు; రెండు వందల అడుగుల పొడుగు, నలభై అడుగుల వెడల్పు, నాలుగున్నర అడుగుల



ఎత్తుగల చెక్కల కట్టడమది. క్రింద రెడ్ కార్పెట్, పైన కాంగ్రెస్ రంగుల వస్త్రాలంకరణ; చుట్టూ వివిధ వర్ణాల పతాకాలు, పూల కుండీలు, రంగు రంగుల బొట్లు పెట్టిన కుండలు, నేల మీద పూల తివాచీలు, పోలీసు బ్యాండు సంగీత కచేరి వగైరా వగైరా ఏర్పాట్లన్నీ కన్నుల పండుగగా వుండినాయి. ఛైర్మన్లకు, వారి పరివారానికి హోటళ్లలో గదులు, ప్రతి ఒక్కరి వెంటా పిలిస్తే పలికే సేవకులు, దేవాలయంలో పూజలు, ఆడవారికి కుంకుమ భరిణలు, మగవారికి పంచల చాపులు, షడ్రసోపేత విందులు.... ఈ మర్యాదలను ఆరగించు కొలది అవస్థ పడ్డారు పురపాలక సంఘాధ్యక్షులు, సంఘాధ్యక్షురాళ్లు కూడా! రాష్ట్ర మునిసిపల్ ఛైర్మన్ల ఛాంబర్ ఎన్నిక పక్షం రోజులలోనే జరుగ నుంది; వివేకానంద్ర రెడ్డి ఋణం తీర్చుకొనే అవకాశం వారికి లభిస్తుం...ది; ఏదో ఒక రూపంలో తీర్చుకుం... ఆజన్మాంతం ఋణగ్రస్తులై పోవాల్సి... ఆతిథ్యం క్రిందే లెక్క. ఇది. ఓటు ...వారు ఋణ విముక్తులై పోతారు.

* * *

20 తేది ఉదయం డా... బెజవాడ గోపాల రెడ్డి గారు జ్యో... వెలిగించి సమావేశం ప్రారంభించా... రాష్ట్రంలో 180 వరకు ము... పాలిటీలున్నా సమావేశానికి 60 మం... మించి రాలేదు. వచ్చిన వారి సంఖ్య... కాని, మాట్లాడిన వారిలో కాని ... ఛైర్మన్ల కంటె ... ఛైర్మన్లు ఎక్కు... కావడం విశేషం.

కొరవ 10 పేజీలో





మయసభకు ఏ మాత్రం తీసిపోని రీతిలో చెక్కలతో నిర్మించిన సమావేశ మందిరం; ఛైర్మన్ల సదస్సుకు జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న బెజవాడ గోపాలరెడ్డి. ఆనం వివేకానంద రెడ్డి. కౌన్సిలర్ చాట్ల నరసింహ రావు, విజయవాడ మేయర్ వెంకటేశ్వరరావు.

## ఒక్కొక్క ఎమ్మెల్యేకి ఏడాదికి 25 లక్షల ఆదాయం?

నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవినీతి, అక్రమ సంపాదనల్లో సరికొత్త రికార్డు సృష్టించేట్లు కనబడుతోంది. ఎన్టీఆర్ దగ్గర నుంచి ఎమ్మెల్యేల్ని తన వైపు లాక్కునేందుకు చంద్రబాబు పెట్టిన ప్రలోభాలకు రాష్ట్రం భారీ ఎత్తున మూల్యం చెల్లించే ప్రమాదం వుంది. ఒక్కో ఎమ్మెల్యే ఏడాదికి పాతిక లక్షల రూపాయల వంతున "సంపాదించుకునే" ఏర్పాట్లు చేస్తానని క్యాంపు పెట్టినప్పుడు "బాబు" హామీ ఇచ్చారట. ఈ ప్రభుత్వం పూర్తి కాలం అంటె మరో నాలుగేళ్లు గనుక సజావుగా కొనసాగితే

### పార్టీ మారకుండా పట్టి పెట్టడానికి చంద్రబాబు తాయిలం

'బాబు'ను ఆశ్రయించిన ఒక్కొక్క ఎమ్మెల్యే "కోటి" రూపాయల దాకా ఆర్జిస్తాడు. మొత్తం మీద "బాబు" టర్మ్ పూర్తయ్యే సరికి దాదాపు రెండు వందల కోట్ల రూపాయలు ఎమ్మెల్యేల జేబుల్లోకి చేరతాయి. ఈ మాస్టర్ ప్లాన్‌ను "చంద్రబాబు" వెంటనే ఆచరణలో పెట్టి ఎమ్మెల్యేల్ని తన ఉచ్చులో నుంచి బయట కెళ్లకుండా జాగ్రత్త పడ్తున్నారు. ఎమ్మెల్యేలను వారి వారి నియోజక వర్గాలకు 'రాజా' ను చేస్తానని చెప్పటమేగాక ల్యాండ్ అసైన్‌మెంట్ కమిటీలు, బలహీన వర్గాల ఇళ్ల మంజూరు వంటి కీలకమైన నిర్ణయాలన్నీ ఎమ్మెల్యేలకు దఖలు పరచాడు. అంతే గాకుండా జిల్లా స్థాయిలో జరిగే బదలీలు కూడా ఎమ్మెల్యే ప్రమేయంతోనే జరగాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇవే కాకుండా ప్రతి ఎమ్మెల్యేకి కమీష... ఒక లైటు కారు ఏర్పాటు చేసే ఆలోచన కూడా బాబు బుర్రలో వుంది. రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ మార్కెట్ కమిటీలు, చక్కెర ఫ్యాక్టరీలు, కార్పొరేషన్లు తదితర పదవు లన్నింటినీ ఎమ్మెల్యేలను నియమించటానికి కసరత్తు చేస్తున్నారు.

కొరవ 8 పేజీలో

# "క్రూరమృగాలు, సాధు జంతువులు కలిశాయి"



[illegible] ఆవరణంలో సదస్సుకు వచ్చిన మహిళా మునిసిపల్ ఛైర్మన్లందరూ బాలా[illegible] కొడుతున్న దృశ్యం.

నెల్లూరు మునిసిపల్ ఆఫీసు చరిత్రలో ఇంత వరకు జరగని సన్మాన సంబరం 21 తేది మునిసిపల్ మంత్రి శ్రీ తమ్మినేని సీతారాంకు జరిగింది. సాంప్రదాయ బద్ధమైన ఛత్ర, ఛామరలు, వేద మంత్రాలు, రెడ్ కార్పెట్ స్వాగతాలు ఒక ఎత్తు కాగా, రాష్ట్రంలోని కార్పొరేషన్ల మేయర్లు, ఛైర్మన్లందరూ మునిసిపల్ ఆఫీసుకు తరలి వచ్చేట్లు చేసిన ఘనత ఛైర్మన్ వివేకానంద రెడ్డికి దక్కింది. గంట ఆలస్యంగా వచ్చిన మంత్రి గజమాలలు, గంధపు మాలలు మోయలేక పోయారు; పూల కిరీటాలు, ప్రశంసల మధ్య వుక్కిరి బిక్కిరై ఆనం కుటుంబంతో అనాదిగా తమ కుటుంబానికి వున్న స్నేహాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. వేదిక ఎక్కే ముందు క్రింది వరుసలో కూర్చొని వున్న మాజీ మంత్రికి ఆనం రామ నారాయణ రెడ్డిని ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలుకరించారు. ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మంత్రి జ్ఞాపికగా బహూకరించిన తెలుగు పార్టీ పతాకాన్ని చూచి సభికులు [illegible] వాఖ్యానించడం వినిపించింది.

సభాధ్యక్షుడు ఆనం వివేకానంద రెడ్డి మాట్లాడుతూ మునిసిపల్ మంత్రిని నెల్లూరు మునిసిపాలిటీ తొలిసారిగా సన్మానించడం అదృష్ట మన్నారు. మంత్రికి సన్మాన పత్రంతో పాటు బాధల పత్రం కూడా ఇస్తున్నట్లు చెబుతూ సమస్యల చిట్టా విప్పారు. నెల్లూరు మునిసిపాలిటీలో 180 టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. భర్తీ చేసే అధికారం లేదు. పబ్లిక్ హెల్త్ వర్కర్లు లేరు; వున్న వారికి వాహనాలు లేవు. 240 మంది ఎన్.ఎం.ఆర్.లు ఏళ్ల తరబడి పని

## పౌర సన్మానంలో మంత్రి సీతారాం చెణుకులు

చేయడం చూస్తుంటే జాలి కలుగుతూంది. మునిసిపల్ ఆదాయాన్ని అభివృద్ధి పరచు కొనేందుకు వివిధ సెంటర్లలో షాపు రూములు కట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన 38 లక్షల వినోదపు పన్ను బాకీతో పాటు; నెల్లూరు మునిసి పాలిటీ అభివృద్ధికి 4 కోట్ల గ్రాంటు ఇవ్వమని మంత్రికి సభా ముఖంగా అభ్యర్థించారు. ఎమ్మెల్యే రమేష్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు మునిసి పాలిటీకి నూరేళ్లు నిండాయని; అందువల్ల ప్రత్యేక ఉత్సవం జరపమని సూచించారు. మునిసిపాలిటీ తరఫున వివేకానంద రెడ్డి దుశ్శాలువాతో సన్మానించి అపూర్వమైన జ్ఞాపిక బహూకరించారు. మంత్రి మాట్లాడుతూ, ఈ వేదికను చూస్తుంటే కణ్వాశ్రమం గుర్తుకు వస్తున్నది. క్రూర మృగాలు, సాధు జంతువులు కలసి తిరుగు తున్నట్లు అన్ని పార్టీల ఛైర్మన్లు ఇక్కడ కూర్చొని వున్నారు. మీరు వేసిన పూల దండలతో పాటు ఈ ప్రభుత్వానికి మీ అండ దండలు ఇవ్వండని అభ్యర్థించా రాయన. స్థానిక సంస్థలు బలహీన పడితే ప్రభుత్వం బలహీన పడుతుందన్న విషయం తమకు తెలుసని మీకు అందుకే; సంపూర్ణ అధికారాలు ఇవ్వను తమ ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. మునిసిపల్ ఛైర్మన్లు ముందుగా మునిసి పాలిటీ బకాయిల వసూళ్ల ద్వారా ఆదాయాలు పెంచుకొంటే ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు కూడా ఇస్తుందన్నారు. డైలాగులు వదితే ఓట్లేసే రోజులు పోయాయని, అందరూ కలసి వాస్తవాలు నిర్భయంగా, నిక్కచ్చిగా చర్చించి పరిష్కార మార్గాలు ఆలోచించా లన్నారు ఎన్.ఎం.ఆర్. పబ్లిక్ వర్క్ హెల్త్ వర్కర్లు, ఉపాధ్యాయుల సమస్య రాష్ట్రంలోని అన్ని మునిసి పాలిటీల్లో వుందని, ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసు కొంటుందన్నారు. నూరేళ్లు నిండిన నెల్లూరు మునిసి పాలిటీలో నూరేళ్ల పండుగకు గుర్తుగా కొట్టే భవనానికి నిధులివ్వడంతో పాటు, తానే వచ్చి శంకుస్థాపన చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సభకు వైస్ ఛైర్మన్ దశరథ రామయ్య స్వాగతం చెప్పగా కౌన్సిల్‌లో సిపిఎం పక్ష నాయకుడు మాదాల వెంకటేశ్వర్లు వందనాలు చెప్పారు.


## పొలం అమ్మబడును

నెల్లూరుకు సమీపం, జగదేవి పేటకు దగ్గరలో (కోవూరుపాడు నుండి కూడా దారి వున్నది) లేబూరు బిట్ - IIలో 9.00 యకరముల మాగాణి పొలం అమ్మబడును. చేపల గుంటలకు కూడా పనికి వచ్చును. వివరములకు సంప్రదించండి

**సి.శేషారెడ్డి,** ఫోన్ నం.27523





# శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానము

దుర్గామిట్ట - నెల్లూరు - 4. ఫోన్: 22016

## శరన్నవరాత్రోత్సవ ఆహ్వాన పత్రిక

**తే 25.9.1995 ది నుండి తే 3.10.1995 ది వరకు**

| తేది | అలంకారము |
|---|---|
| 25.9.95 | [illegible] ఉ.గం. 10.06 - 10.10లోగా "[illegible] అలంకారము" BLACK |
| 26.9.95 | [illegible] అలంకారము |
| 27.9.95 | గాయత్రి అలంకారము |
| 28.9.95 | అన్నపూర్ణ అలంకారము |
| 29.9.95 | గజలక్ష్మి అలంకారము |
| 30.9.95 | కాళికా అలంకారము |
| 1.10.95 | సరస్వతి అలంకారము |
| 2.10.95 | దుర్గా అలంకారము, ఉ.గం. 11.00ల వరకు |
| సాయంకాలం | మహిషాసుర మర్దని అలంకారము |
| | మధ్యాహ్నం 11.00 గంటలకు పూర్ణాహుతి |
| | రాత్రికి సుహాసిని పూజ |
| 3.10.95 | శ్రీ రాజరాజేశ్వరి అలంకారము |
| | శమీపూజ - పారువేట - గ్రామోత్సవం |

| తేది | కార్యక్రమము ప్రతిదినం రాత్రి గం. 7.00లకు |
|---|---|
| 25.9.95 | సంగీత సరస్వతి శ్రీమతి గీతాకృష్ణమూర్తి అండ్ పార్టీ మద్రాసు వారిచే సంగీత కచ్చేరి |
| 26.9.95 | బాలనటరాజు చి. నందమూరి తారక రామారావు (ప్రముఖ కూచిపూడి నర్తకి శ్రీమతి శోభా నాయుడి గారి శిష్యుడు) అండ్ పార్టీ, హైదరాబాదు వారిచే కూచిపూడి నృత్యం. |
| 27.9.95 | నాట్యభారతి - నాట్యమయూరి కుమారి అఖిలారావు మరియు కుమారి అరుణరేఖ అండ్ పార్టీ - కాకినాడ వారిచే కూచిపూడి నృత్యము. |
| 28.9.95 | కళైమామణి - తరంగ వాద్యధురీణ శ్రీ అయనం పట్టిక గణేషన్ అండ్ పార్టీ, కడలూరు, తమిళనాడు వారిచే "జలతరంగిణి" వాద్యము. |
| 29.9.95 | నాట్యభారతి వెంపటి చినసత్యం గారి శిష్యురాలు ప్రఖ్యాత కూచిపూడి నర్తకి శ్రీమతి లక్ష్మిమణి అండ్ పార్టీ, మద్రాసు వారిచే కూచిపూడి ప్రదర్శన. |
| 30.9.95 | సంగీత రత్నం - వాయులీన విశారద శ్రీమతి రాధ అండ్ శ్రీమతి మీరా అండ్ పార్టీ, మద్రాసు వారిచే వాయులీన ద్వయము. |
| 1.10.95 | [illegible] రసధురీణులు విజయశ్రీ బుర్రకథ విద్వాంసులు జి. పట్నం వారిచే "భగవద్గీత బుర్రకథ" రాత్రి గం. 9.00లకు శ్రీ కె. రామలింగారెడ్డి అండ్ పార్టీ, నెల్లూరు వారిచే [illegible] వల్లరి. |
| 2.10.95 | సంగీత చక్రవర్తి గానలోల, విశారద జి. బాలకృష్ణ ప్రసాద్ అండ్ పార్టీ, తిరుపతి వారిచే శాస్త్రీయ సంగీతము మరియు అన్నమాచార్య కృతుల గానము. |
| 3.10.95 | గానకోకిల మధురా గాయని శ్రీమతి ఎస్.ఎన్. రాజన్ అండ్ పార్టీ [illegible]గుళూరు వారిచే శాస్త్రీయ సంగీతం దేవి పై భక్తిమాల సంగీత కచ్చేరి |

- భవదీయులు - శ్రీ కోడూరు వెంకట రాఘవరెడ్డి, ఛైర్మన్. శ్రీ పసుపులేటి మాధవయ్య, శ్రీ బాలారథ్ నరేంద్ర ప్రసాద్, శ్రీమతి ఉగ్గుమూడి వసుంధరమ్మ, శ్రీమతి ఏటుకూరు భాగ్యలక్ష్మి - సభ్యులు.


Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Print[illegible] at Nayagara Paper Products (I) ltd., NELLORE